పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడు,తీర్చేదెవరు?

విశాలాంధ్ర - చంద్రగిరి: జిల్లా లోని అన్ని ప్రధాన పట్టణాల్లో రహదారి విస్తరణ పనులు చేపట్టి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. అయితే చంద్రగిరి కి ఏం గ్రహణం పట్టిందో తెలియదు కానీ సుదీర్ఘ కాలంగా సమస్యను పట్టించుకొనే ప్రజాప్రతినిధులు కరువయ్యారు. ఓట్లు కోసం నాయకులు,కొంత మంది వ్యాపారులు స్వలాభం కోసం వారికి నష్టం జరుగుతుందని బావించి రహదారి విస్తరణ పనులు చేపట్టడం లేదనే విమర్శలున్నాయి. ఈ కారణంగా చంద్రగిరి లో ట్రాఫిక్ సమస్య తాండవిస్తోంది. ఏ ప్రభుత్వం వచ్చినా ఓట్లు రాజకీయం కారణంగా రహదారి విస్తరణ పనులు చేయడానికి ధైర్యం చేసే ప్రజాప్రతినిధులు కరువయ్యారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రధాన పట్టణాలలో ఎప్పుడో రహదారి విస్తరణలు జరిగింది. ట్రాఫిక్ సమస్య తీవ్రత తెలిసినా కొంతమంది వ్యాపారవేత్తలు, కార్యకర్తలు కు ప్రజాప్రతినిధులు దాసోహమవుతున్నారని ప్రజలు బాహాటంగా నే విమర్శిస్తున్నారు. ఒకప్పట్లో మంత్రిగా వున్న గల్లా అరుణకుమారి ఇదిగో అదిగో అంటూ రహదారి విస్తరణ కు హడావుడి చేయడమే కాకుండా స్థానికులతో సమావేశం కూడా నిర్వహించారు. అయితే ఏమయిందో ఏమో కాని ఆ చర్యలు కాస్త కనుమరుగై పోయాయి. ఇటీవల కాలంలో అదే తరహాలో స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విస్తరణ పనులు కు శ్రీకారం కూడా చుట్టారు. ఇరుపక్కలా ఎన్ని అడుగులు మేర విస్తరణ చేయాలని సర్వేలు నిర్వహించి మార్కింగ్ కూడా ఇవ్వడం జరిగింది. గత అరుణ కుమారి తరహాలోనే ఈయన కూడా ఆర్భాట సూరత్వంగానే మిగిలిపోయారు. అసలు వీరికి వచ్చిన యిబ్బంది ఏమిటో ప్రజలకు తెలియని మిలియన్ డాలర్ల ప్రశ్నే. విస్తరణ పనులు అటుంచితే దుఖాణాదారులు రహదారి ని ఆక్రమించుకొని రోడ్డుపై కి రావటంతో వాహనం రాకపోకలకు ఇరుకు రహదారి లో వాహనదారులు తీవ్ర యిబ్బందిలు ఎదుర్కొంటున్నారు. ప్రజల యిబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఓట్ల రాజకీయం మానుకొని తొందరలో రహదారి విస్తరణ పనులు చేపట్టి శబాష్ నాయకా అనిపించుకుని ట్రాఫిక్ సమస్యను తీర్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఈట్ అట్ స్ట్రీట్ ఏర్పాటుకు చర్యలు: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఆహ్లాదాన్ని, వినోదాన్ని అందించేలా ఈట్ అట్ స్ట్రీట్ ఏర్పాటుకు అన్ని చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ దామలచెరువు హరిత అధికారులను ఆదేశించారు. నగరంలో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేసిన డి.పి.ఆర్ ను బుధవారం ఆమె ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా హరిత మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు సాయంత్రం వేళ ఆహ్లాదంతో పాటు చిరు వ్యాపారులను ప్రోత్సహించేందుకు ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈట్ స్ట్రీట్ లో కల్తీ లేని శుచి, శుభ్రతతో కూడిన ఆహార పదార్థాలను ప్రజలకు అందించనున్నామని అన్నారు. ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేసేందుకు పరమాచార్య మార్గంను పరిశీలిస్తున్నామని అన్నారు. ఇక్కడ 40 చిన్న షాపులు తాత్కాలికంగా ఏర్పాటు చేసి ప్రజలకు ప్రత్యేకమైన ఆహార పదార్థాలను అందించేలా చర్యలు చేపడతామన్నారు. ప్రజలు వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు సేదతీరేలా అన్ని ఏర్పాట్లు జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, ఏ.సి.పి.బాల సుబ్రహ్మణ్యం, డి ఈలు తదితరులు పాల్గొన్నారు.

కొల్హాపూర్ శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర - తిరుపతి : దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొల్హాపూర్ శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి బుధవారం టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పించారు.ఆలయం వద్దకు చేరుకున్న టీటీడీ బృందానికి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి అమ్మవారికి సమర్పించారు. అర్చకులు ఆశీర్వాదం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. టీటీడీ ముంబయి స్థానిక సలహామండలి అధ్యక్షుడు రాజేష్ కుమార్ శర్మ, బోర్డు సభ్యుడు మిలింద్ కేశవ్ నర్వేకర్, తిరుమల శ్రీవారి ఆలయ పారుపత్తేదార్ తులసీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్‌గా శ్రీ మలయప్ప

విశాలాంధ్ర - తిరుమల :శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజు బుధవారం ఉదయం శ్రీ మలయప్పస్వామి కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్ఠితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి నాలుగో రోజు ఉదయం తిరుమాడ వీధులలో భక్తులకు తనివితీరా శ్రీనివాసుడు దర్శనమీయడం జరుగుతోంది. అలాగే రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు అభయమిచ్చారు. వాహనసేవలలో తిరుమల శ్రీ పెద్దజీయర్ స్వామి, తిరుమల శ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో సదా భార్గవి, సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయ బస్సు యాత్ర సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ సామాజిక న్యాయ బస్సు యాత్ర జరగనున్న నేపథ్యంలో బుధవారం ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలకి సంబంధించిన సన్నాహక సమావేశాన్ని నెల్లూరు కస్తూరిభా పాఠశాల ఆవరణంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశంలో గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలుచేయడమే కాకుండా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించారన్నారు. దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన అంశమన్నారు. కేవలం మనదేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులే కాకుండా ప్రపంచ దేశాలన్నీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనను కీర్తిస్తున్నాయని సభికుల కరతాళ ధ్వనుల నడుమ ప్రకటించారు. రానున్న రోజులలో ముఖ్యమంత్రి అర్హులైన ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అర ఎకరా నుండి ఒక ఎకరా వరకూ సాగు చేసుకునే భూములు అందిస్తారని అన్నారు. ఆ సత్తా కేవలం సీఎం జగన్ కు మాత్రమే ఉందన్నారు. ఈ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవం.. భక్తి పరవశం

గోవింద నామాలతో మారుమోగిన వీధులు - భక్తితో కీర్తించిన భజన బృందాలు

-మూడేళ్ల చిన్నారికి ఎమ్మెల్యే చెవిరెడ్డి అభినందనలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల వేళ.. తుమ్మలగుంట క్షేత్రం భక్తుల గోవింద నామ స్మరణలతో పరవశించిపోతుంది. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో శ్రీవారు ఒక్కో అవతారంలో ఒక్కో వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షిస్తున్నారు. తిరుమల తరహాలో అంగరంగ వైభవంగా నిర్వహించే నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భజన బృందాలు భక్తితత్వంతో గంతులు వేస్తున్నారు. చిన్న, పెద్ద అన్న తేడాలు లేకుండా చెక్కలు, కోలాటాలు చేతబట్టి భజనలు చేస్తూ స్వామి వారిని కీర్తిస్తున్నారు. బ్రహ్మోత్సవాలు ఆరంభం నుంచి భజన బృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవడం, ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చేలా చిన్నారులు దేవతా మూర్తుల కళారూపాలను ధరించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అతి చిన్న వయస్సులో భక్తి తత్వాన్ని నింపేలా ఉత్సవాలను నిర్వహిస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముందుచూపుకు స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

ఐదేళ్ల దీక్షిత్‌కు ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రశంసలు...: వెదురుకుప్పం మండలం మొండివెంగనపల్లికి చెందిన చిరంజీవిరెడ్డి, తేజల కుమారుడు దీక్షిత్ రెడ్డి ఐదేళ్ల వయస్సులో చెక్కలు చేతబట్టుకుని భక్తి గీతాలను ఆలపిస్తూ పెద్దలతో సరిసమానంగా గంతులు వేయడాన్ని గమనించిన చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అభినందించారు. తన ఒడిలో కూర్చొనబెట్టుకుని భగవంతుని ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించారు. అతి చిన్న వయస్సులో ఇంత భక్తిని సొంతం చేసుకున్న ఆ చిన్నారి భవిష్యత్తు మంచిగా సాగుతుందని ఆకాంక్షించారు. అలాగే కొలాటాలు, భక్తి గీతాలు ఆలపించే చిన్నారులతో పాటు భక్తుల నడుమ గోవింద నామ స్మరణలతో రెండు చేతులతో దండం పెట్టే పసిపాపలను ఆయన ప్రత్యేకంగా పలుకరిస్తూ అతి చిన్న వయస్సులో బిడ్డలకు భక్తిని పెంచిన ఆ పిల్లల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

'ఉపాధి'లో అవినీతి బయట పడేనా...?

విశాలాంధ్ర-తొట్టంబేడు : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి వేళ్లూనుకుంది. ఇది ఎవరూ కాదనలేని సత్యం. అవినీతికి పాల్పడే ఉపాధి సిబ్బందికి రాజకీయ అండ ఉండటంతో వారిపై చర్యలు తీసుకోవడానికి అధికారులు సాహసించడం లేదు. చర్యలు తీసుకోవాల్సిన కొంతమంది అధికారులు కూడా అవినీతిలో భాగస్వాములు కావడంతో ఏమీ ఎరగనట్లు ఉంటున్నారు. ఈ అవినీతి ఎక్కడో ఒక పనికి... పల్లెకు సంబంధించినది మాత్రమే కాదు. 'ఉపాధి'లో ఎక్కడ చూసినా అవినీతే. ఉపాధి పనుల్లో అవినీతిని బయట పెట్టడానికి నిర్వహించే సామాజిక తనిఖీలు కూడా నామమాత్రం మారి పోయాయి. గత ఏడాది తొట్టంబేడు మండలంలో జరిగిన సామాజిక తనిఖీ వివరాలను ఎన్నికల కోడ్ పేరుతో బయట పెట్టక పోవడమే ఇందుకు నిదర్శనం. ప్రస్తుతం జరుగుతున్న సామాజిక తనిఖీ వివరాలైనా అధికారులు బయట పెడతారో లేదో వేచి చూడాలి. తొట్టంబేడు మండల పరిధిలో గత ఏడాది ఏప్రిల్ మొదటి నుంచి ఈ ఏడాది మార్చి చివరి వరకు జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి ఈ నెల 15వ తేదీ నుంచి క్షేత్ర స్థాయిలో సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నారు. తొట్టంబేడు మండల పరిధిలోని చియ్యవరం, కాసరం, పిల్లమేడు, శేషమనాయుడుకండ్రిగ, తాటిపర్తి, సాంబయ్యపాళెం, బసవయ్యపాళెం, బోనుపల్లె, తంగేళ్లపాళెం, పెద్దకన్నలి, శివనాథపాళెం, లింగమనాయుడుపల్లె, కారాకొల్లు, కొణతనేరి, చిట్టత్తూరు, పొయ్య, పెద్దకనపర్తి, చిన్నసింగమాల, గుండేలిగుంట, కంచనపల్లె, పూడి, పెన్నలపాడు, తొట్టంబేడు, చోడవరం, రౌతుసూరమాల, ఇలగనూరు, కొత్తకండ్రిగ పంచాయతీల పరిధిలో 151 పల్లెల్లో చేసిన 1,131 పనులకు సంబంధించి ప్రస్తుతం సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నారు. ఈ పనులకు కూలీ కింద రూ.5,62,86,944లు మెటీరియల్ కోసం రూ.35,80,689లు మొత్తం రూ.5,98,67,633లు చెల్లించినట్లు అధికారిక రికార్డులు చెబుతున్నాయి. ఇక గ్రామీణ నీటి సరఫరా శాఖ, సమగ్ర శిక్ష శాఖకు సంబంధించి మండలంలో ఐదు పనులు చేశారు. ఇందుకోసం రూ.5,69,641లు ఖర్చు చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఉపాధి పథకం కింద 37 పనులు చేశారు. ఇందుకోసం మెటీరియల్, కూలీ కోసం మొత్తం రూ.1,48,91,791లు ఖర్చు చేసినట్లు అధికారిక రికార్డులు చెబుతున్నాయి. మొత్తం మీద ఉపాధి కూలీలు, మెటీరియల్, సమగ్ర శిక్ష, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పంచాయతీరాజ్ శాఖ కోసం గత ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు రూ.7,53,29,065లు ఖర్చు చేశారు. ఇందులో ఎంత అవినీతి జరిగిందో సామాజిక తనిఖీ బృందాలు తేల్చాల్సి ఉంది. నామమాత్రంగా తనిఖీలు...!తొట్టంబేడు మండలంలో సామాజిక తనిఖీ బృందాలు నామమాత్రంగా తనిఖీలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇందుకు ఆ శాఖ అధికారుల తీరు బలాన్ని చేకూర్చుతోంది. ఉపాధి హామీ సిబ్బంది తమ రాజకీయ పలుకుబడితో తనిఖీ బృందాలపై ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ కారణంగా ఈ బృంద సభ్యులు అవినీతి విషయంలో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అవినీతి బయట పడితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందనే ఉద్దేశ్యంతో ఇలా చేస్తున్నారనే మరో వాదన కూడా వినిపిస్తోంది. గత ఏడాది జరిగిన సామాజిక తనిఖీ వివరాలను కూడా ఇక్కడ అధికారులు గోప్యంగా ఉంచారు. ఉపాధి పనుల్లో అవినీతి జరిగినా అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ సారైనా అధికారులు అవినీతి పరులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

పేదల సమాధులపై పునాదులు వేస్తారా...?

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: అధికారం ఉంది కదా అని పేదలను సమాధి చేసి... ఆ సమాధులపై పునాదుల వేస్తామంటే చూస్తూ ఊరుకోమని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హెచ్చరించారు. బియ్యపు మధుసూదనరెడ్డి కేవలం ఎమ్మెల్యే మాత్రమేననీ, దేవుడు కాదన్న విషయం గుర్తించుకోవాలన్నారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఈదులగుంట, అప్పలాయగుంట వివాదం నేపథ్యంలో బుధవారం ఆయన బాధిత పేదలను పరామర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఓ వైసీపీ నాయకుడు పేదలు నివసించే ప్రాంతంలో మంగళవారం సాగించిన దౌర్జన్యకాండపై ఆరా తీశారు. అనంతరం బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... అప్పలాయగుంట, ఈదులగుంట ప్రాంతాలు పూర్తిగా పొరంబోకు స్థలాలని జిల్లా కలెక్టరు స్వయంగా నివేదిక ఇచ్చారంటూ సంబంధిత ప్రతిని మీడియాకు చూపించారు. అయితే 30 ఏళ్లుగా సుమారు 200 మంది పేదలు ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పరచుకొని జీవనం సాగిస్తుంటే, వారికి హక్కు కల్పించాల్సిన ఎమ్మెల్యే తన అనుచరులతో కలిసి భక్షించాలని చూడడం సిగ్గుచేటన్నారు. రౌడీ మూకలను పురమాయించి పేదలపై దౌర్జన్యానికి దిగడం, ఇళ్లు ఖాళీ చేయించే ప్రయత్నం చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. అవసరమైతే పేదలను చంపైనా ఇళ్ళు కూల్చేస్తామంటూ అధికార పార్టీకి చెందిన రౌడీ మూకలు హెచ్చరించడం దేనికి సంకేతమన్నారు. ఇదేనా పేదలంటే స్థానిక ఎమ్మెల్యేకున్న ప్రేమ అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మధుకు ఎస్సీ, ఎస్టీ, బీసీలంటే ఎంతటి చిన్నచూపో ఈ ఒక్క సంఘటన చూస్తే అవగతమవుతుందని తెలిపారు. అధికార పార్టీ ఎన్ని బెదిరింపులకు పాల్పడినా ఈదులగుంట, అప్పలాయగుంట ప్రాంతాల్లో నివసించే ఏ ఒక్క పేదవాడు ఇళ్లు ఖాళీ చేయొద్దన్నారు. అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పేదలకు టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి రాగానే పేదలకు ఇంటి నివేశ పత్రాలు అందజేసి, పక్కా ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలకు స్థానికంగా చికిత్స చేయడానికె జగనన్న ఆరోగ్య సురక్ష

---- ఎంపీడీవో చంద్రశేఖర్ ----

విశాలాంధ్ర- సత్యవేడు:ప్రజల ఆరోగ్య సమస్యలకు స్థానికంగా చికిత్స చేయడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ లక్ష్యమని సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు.బుధవారం కన్నవరం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ జయంతి బాలకృష్ణ, ఎంపిటిసి ధనలక్ష్మి గురునాథం ఆధ్వర్యంలో ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో సభ్యుల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వ్యాధిగ్రస్తులకు వైద్యం అందించడమే సురక్ష క్యాంపు ఉద్దేశం అన్నారు.ఈ నేపథ్యంలోనే క్యాంపుకు 15 రోజులు ముందుగానే సంబంధిత గ్రామ వాలంటీర్లు,వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరుగుతుందన్నారు.దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారికి కూడా వైద్య పరీక్షలు చేయించుకోవడానికి జగనన్న సురక్ష ఒక వినూత్న కార్యక్రమంగా ఆయన పేర్కొన్నారు.తదనంతరం దాసుకుప్పం వైద్యులు డాక్టర్ గుణశేఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ రాజేష్, డాక్టర్ ప్రత్యూష,డాక్టర్ పృద్విని తదితర వైద్య బృందం రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.బుధవారం జరిగిన జగనన్న సురక్ష క్యాంపుకు 498 మంది రోగులు పాల్గొనగా ఇందులో పురుషులు 181,మహిళలు 305 మంది ఉన్నట్టు పంచాయతీ సెక్రటరీ వాసు పేర్కొన్నారు. ఇందులో 60 మందికి మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 17మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.క్యాంపులో రోగుల నమోదు కేంద్రం,బీపీ షుగర్ వంటి వాటికి వైద్య పరీక్షా కేంద్రం,మందులు పంపిణీ కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.ప్రత్యేకంగా వైద్య పరీక్షల కోసం వ్యాధిగ్రస్తులు క్యూలైన్లో నిలబడ్డారు.వైద్యుల సూచనలు మేరకు జగనన్న బ్యాగులో మందులను రోగులకు అందించారు.క్యాంపులో రోగులకు అవసరమైన తాగునీటి వసతి కల్పించారు.కాగా ఉదయం 10 గంటలకు ప్రారంభమైన జగనన్న సురక్ష క్యాంపు సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది.జగనన్న సురక్ష క్యాంపులో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు పౌష్టిక ఆహారాన్ని ప్రదర్శనలో ఉంచారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో చంద్రశేఖర్,పంచాయతీ సెక్రెటరీ వాసు,సచివాలయ సిబ్బంది పలువురు పౌష్టిక ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం,తేజస్వి, ఏఎన్ఎం ఇంద్రాణి,ఎంఎల్ హెచ్పి లలిత, వీఆర్వో భార్గవ్,సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ చంద్రమోహన్,బాలాజీ, వెల్ఫేర్ అసిస్టెంట్ రేణు కార్జున రెడ్డి,మహిళా పోలీసు జోష్ణ,అగ్రికల్చర్ అసిస్టెంట్ పూర్ణచంద ",సర్వేయర్ గణేష్, అంగన్వాడి సూపర్వైజర్ చెంచులక్ష్మి ,అంగన్వాడి కార్యకర్తలు నిర్మల, నాగరాజి,సులోచన,నాగభూషణం,మంజుల,నాగమ్మ పలువురు ఆరోగ్య సిబ్బంది,గ్రామవాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో గరుడ వాహన సేవకు భారీ ఏర్పాట్లు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి గరుడసేవ జరుగనుంది. తిరుపతి చంద్రగిరి పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ ఆధ్వర్యంలో గరుడ వాహనసేవ ఏర్పాట్లుపై సమీక్ష చేశారు. 200 మంది పోలీసులచే పటిష్ట భద్రత...తుమ్మలగుంట గ్రామంలో జరిగే గరుడసేవకు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులకు భద్రత కల్పించేలా సుమారు 200 మంది పోలీసులు భద్రత విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆలయ మాడ వీధులతో పాటు వాహనం తిరిగే అన్ని వీధుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున అక్కడక్కడ బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. గ్రామ శివార్లలో వాహనాలను నిలిపేలా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం వంటి పనులు ఇప్పటికే పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం గరుడ వాహన సేవను అర్ధ రాత్రి వరకు ఊరేగించేలా నిర్ణయించారు.

హత్య కేసును ఛేదించిన సూళ్ళురుపేట పోలీసులు

- మృతిని స్నేహితుడే హంతకుడు

అక్రమ సంబంధమే హత్యకు కారణం

విశాలాంధ్ర -సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో నాలుగు రోజుల క్రితం నెల్లూరు జగదీష్ అనే వ్యక్తిని (33)అతి దారుణంగా గొంతు కోసి హత్య చేసిన సంఘటన ను పోలీసులు చాలెంజిగా తీసుకొని నాలుగు రోజుల్లోనే హత్య కేసును ఛేదించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ నందు బుధవారం ఇన్చార్జి సీఐ సోమయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్ళురుపేట పట్టణం కృష్ణవేణి నగర్ కు చెందిన మృతుడు నెల్లూరు జగదీశ్, అదే ప్రాంతానికి చెందిన చిత్ర అను అమ్మాయిని సుమారు 10 సంవత్సరాల క్రితం ప్రేమించి వివాహం చేసుకోగా వారికి ఒక కుమార్తె మరియు ఒక కుమారుడు సంతానం కలిగి ఉన్నారని. మృతుడు కోళ్ళమిట్ట లోని పివిఆర్‌చికెన్ షాప్ నందు పనిచేస్తు కుటుంబాన్ని పోషించుచున్నాడని ,మృతుడు తన భార్య ప్రవర్తనపై అనుమానంతో తరచూ మద్యం త్రాగి వచ్చి తన భార్య చిత్ర తో గొడవ పెట్టుకొంటూ ఉండేవాడు. సుమారు ఒక సంవత్సరం క్రితం మృతిని భార్య చిత్ర మంబట్టు లోని హైసన్ రొయ్యల కంపనీ లో క్యాంటీన్ లో పనికి చేరినది. ఆ క్రమములో సదరు రొయ్యల కంపెనీ లో బస్సు డ్రైవర్ గా పనిచేయుచున్న తడ మండలం పాముల మిట్టకు చెందిన తొండా కృష్ణమూర్తి తో పరిచయం పెంచుకొని, ఆ పరిచయం కాస్తా అక్రమ సంబంధానికి దారి తీసి తరచుగా ఇద్దరు కలుసుకుంటు వుండేవారు. తన భర్త వేధింపులు తట్టుకోలేక చిత్ర తన ప్రియుడితో తన భర్తను అడ్డు తొలగించుకుంటే తమ అక్రమ సంబంధం యధేచ్చగా కొనసాగించవచ్చని చెప్పి కృష్ణమూర్తిని ప్రేరేపించిగా, అతను సరైన అవకాశం కోసం ఎదురు చూస్తూ వుండగా, ఈనెల 14 న తేదీన చిత్ర ఆమె ప్రియుడు కృష్ణమూర్తికి ఫోన్ చేసి తన భర్త ఉదయం నుంచి త్రాగుతున్నట్లు అతనిని ఏదో ఒకటి చేయమని ఫోన్ చేసి చెప్పగా, కృష్ణ మూర్తి చిత్ర భర్తను కలసి బైక్ పై నమ్మకంగా మృతుడు జగదీశ్ ను మన్నారు పోలూరు క్రాస్ రోడ్డు సమీపమున గల పొలాల లోనికి రాత్రి సుమారు 8 గంటలకు తీసుకొని వెళ్లి ఫుల్లుగా మందు త్రాగించి, మద్యం మత్తులో వున్న జగదీశ్ ను ముందుగా తెచ్చుకొని వున్న పదునైన బ్లేడు తో గొంతు కోసి పారి పోగా, మృతుడు రక్త గాయముతో నడుచుకుంటూ వచ్చి రోడ్డు డివైడర్ పైన పడి చని పోయినాడు అని తెలిపారు. బుధవారం సూళ్ళురుపేట ఇంచార్జి సోమ య్య ఈ కేసులో ముద్దాయిలు అయిన తొండ కృష్ణ మూర్తిని నెల్లూరు చిత్రను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించుచున్నారు.తిరుపతి జిల్లా యస్.పి. శ్రీ పి. పరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో నాయుడుపేట రాజ గోపాల రెడ్డి సూచనల మేరకు ఈ కేసును చాక చక్యంగా పరిశోధించి ఛేదించిన పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీవై.వి. సోమ య్యని వారికి దర్యాప్తులో సహకరించిన.బ్రహ్మానాయుడు ,ఎస్సై సుళ్ళురుపేట శ్రీనివాసులు రెడ్డి, శీనయ్య, కానిస్టేబుల్స్ తేజ, శ్రీనివాసులు, గిరి బాబు, గిరీష్, సుబ్రహ్మ ణ్యం, మహిళాపోలీసులు రజనీ, ప్రమీల లను ఉన్నతాధికారులు అభినందించినారు.

నేడుగరుడ సేవ - ఏర్పాట్లు పూర్తి

- విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు

- సాయంత్రం 6:30 గంటలకే గరుడ వాహనం

: టీటీడీ సివిఎస్వో నరసింహ కిషోర్

విశాలాంధ్ర - తిరుమల : నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా అక్టోబరు 19న గురువారం రాత్రి గరుడసేవ జరగనుంది. ఇందుకోసం టిటిడి భారీ ఏర్పాట్లు చేపట్టింది. అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో సాయంత్రం 6:30 గంటలకే గరుడ వాహన సేవను ప్రారంభించాలని టిటిడి నిర్ణయించింది. రాత్రి ఎంత సమయానికైనా భక్తులందరికీ గరుడ వాహన దర్శనం కల్పించిన అనంతరమే వాహన సేవ ముగుస్తుందని టిటిడి ప్రకటించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టామని టీటీడీ సివిఎస్వో నరసింహ కిషోర్ తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో బుధవారం సాయంత్రం ఆయా రాష్ట్రాల కళాకారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సివిఎస్వో మాట్లాడుతూ విశేషంగా విచ్చేసే భక్తులకు శ్రీవారి మూలమూర్తి దర్శనం, వాహనసేవ కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. గ్యాలరీలు నిండిపోయి ఇన్నర్ రింగ్ రోడ్డులో వేచి ఉన్న భక్తులను మాడవీధుల్లోని కార్నర్లలో ప్రత్యేక క్యూలైన్ల ద్వారా అనుమతించి గరుడ వాహనం దర్శనం కల్పిస్తామని చెప్పారు. రాంభగీచా ప్రధాన మార్గం నుండి వాహన మండపం వరకు వీఐపీలందరూ నడిచి వెళ్లాల్సి ఉంటుందని, వీరి కోసం బ్యాటరీ కార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గరుడసేవ రోజున వీఐపీలు కూడా సహకరించాలని ఆయన కోరారు. అక్టోబరు 19న ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించామని, ఉద్యోగుల కోసం గ్యాలరీలు ఏర్పాటు చేశామని, అన్నప్రసాద వితరణ కోసం విస్తృత ఏర్పాట్లు చేపట్టామని, మొబైల్, లగేజీ డిపాజిట్, డెలివరీ కోసం లగేజీ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు.

మీడియా సమావేశంలో విజివోలు బాలిరెడ్డి, ఎవిఎస్వోలు మనోహర్, విశ్వనాథ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రవితేజ ముఖ్యఅతిథిగా జీ తెలుగులో 'దసరా కలిసుందాం రా'

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి: ప్రముఖ నటీనటులతో సంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడేలా ఈ దసరా పండుగకి 'దసరా కలిసుందాంరా' అనే ప్రత్యేక కార్యక్రమంతో జీ తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు చెప్పారు. హృదయాలను హత్తుకునే క్షణాలు, మైమరపించే వినోదం నిండిన 'దసరా కలిసుందాం రా' అక్టోబర్ 22 ఆదివారం, సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారం కనుందన్నారు. జీ తెలుగు వేదికగా వెండితెర, బుల్లితెర ప్రముఖ నటీనటులంతా ఒకేచోట చేరి జరుపుకున్న ఈ ఉత్సవంలో రవితేజ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగు ప్రేక్షకులను అలరించనుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నటీనటులతోరవితేజ సరదా సంభాషణలు ఆద్యంతం అలరిస్తాయని, ఈ కార్యక్రమానికి అందాల తారలు జయప్రద, రాశి, సంఘవి, ప్రేమ, యమున, ఆమని వంటి ప్రముఖ నటీమణులు కూడా హాజరై ప్రేక్షకులకు వినోదం పంచేందుకు సిద్ధమయ్యారని చెప్పారు.

ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర- తిరుపతి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో ప్రముఖ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ పద్మావతి పురం, తిరుపతి నందు ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన 4.0 పథకంలో బాగంగా జిల్లా లోని 15 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలలోపు నిరుద్యోగ యువతి యువకులకు క్రింద తెలిపిన నైపుణ్యా కోర్సులలో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవలసినదిగా తిరుపతి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్యామ్ మోహన్ గారు ఓ ప్రకటన లో తెలియజేసారు.1. అసెంబ్లీ ఆపరేటర్- ఆర్ఏసి (3నెలలు) 2. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (3నెలలు) కావున ఆసక్తి కలిగి అభ్యర్థులు తమ సర్టిఫికెట్స్ ఆధార్ జిరాక్స్ లతో పద్మావతి పురం నందు ఐటిఐ కళాశాల నందు రిజిస్ట్రేషన్స్ చేసుకోగలరు. మరిన్ని వివరాల కోసం స్కిల్ హబ్ సిబ్బందిని నెంబర్ లను 9966601867, 9030527160 సంప్రదించాలన్నారు.

మహాలక్ష్మి దేవి అలంకరణలో శరన్నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర - నారాయణవనం :-మండల కేంద్రంలోని నారాయణవనం మండలం, అరణ్యం కండ్రిగ పంచాయితీ గ్రామంలో వెలిసిన శ్రీశ్రీ కైలాసనాథ ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా నాలుగో రోజైన బుధవారం కామాక్షి అమ్మవారిని మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం శరన్నవరాత్రి పూజలు అంగరంగ వైభవముగా నిర్వహించారు.ఉదయం నిత్య పూజా కార్యక్రమాలను అనంతరం కామాక్షమ్మ అమ్మవారికి అభిషేకం నిర్వహించరు. తర్వాత వివిధ పుష్పాలతో సోమనహరంగా అలంకరించి భక్తులకు దర్శన కల్పించారు.12గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం 6 గంటలకు మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు నడుమ కామాక్షమ్మ వారికి అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

షిరిడీ సాయి మందిరానికి విరాళం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి పట్టణం చెన్నై రోడ్డులో వెలసిన షిరిడీ సాయి మందిరానికి దక్షిణ కైలాస నగర్ కు చెందిన ఊటుకూరు రాధిక తన భర్త ఊటుకూరు సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం బుధవారం రూ.11లక్షలు విరాళంగా అందించారు. షిరిడీ సాయిబాబా కమిటీ సభ్యులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేశారు. అదేవిధంగా దుశ్శాలువతో సన్మానం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగరాజు, రాము గుప్త, జగదీశ్వర రెడ్డి, రామారావు, సుబ్రమణ్యం నాయుడు, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈధులగుంట వాసులను ఇబ్బంది పెడితే సహించం

-జనసేన మహిళా నేత వినుత

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: ఈదులగుంట వాసులను ఇబ్బందులు పెడితే సహించమని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా హెచ్చరించారు. ఈ మేరకు ఆమె బుధవారం శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల ఈదులగుంట ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ...శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి గడప గడపకు అని తిరుగుతూ గడపలు కూల్చడానికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఈదులగుంటలో సుమారు 40ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని నివాసం ఉంటున్న ప్రజలను కొంత మంది ప్రైవేటు వ్యక్తులు జేసీబీలు తీసుకొచ్చి ఖాళీ చేయాలంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఇలా చేస్తే బాధితులకు అండగా జనసేన నిలుస్తుందన్నారు. ఈదులగుంట వాసులకు ప్రభుత్వం రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటరు కార్డు, కరెంట్ కనెక్షన్ ఇచ్చిందన్నారు. ఇప్పుడు వారికి ఏ ఆధారాలు లేవని చెప్పడం అవివేకం అన్నారు. జగనన్న ఇళ్ల పట్టాలు అని ఎక్కడో ఊరికి 10 కి.మీ. దూరంలో ఇచ్చే బదులు ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న వారికి పట్టాలు ఎందుకు ఇవ్వలేరని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారానికి వెళ్లినపుడు పట్టాలు ఇస్తామని మాట ఇచ్చి... ఇపుడు వెళ్లి సమస్య చెబితే ఊరు ఎక్కడ ఉందో తనకు తెలియదని గర్వంగా మాట్లాడడం సిగ్గు చేటన్నారు. ఈ కబ్జాలో ఎమ్మెల్యేకు కూడా వాటా ఉందని ఆమె ఆరోపించారు. అందుకే అధికారులు, పోలీసులు రౌడీ ఇజం చేసే వాళ్ళకి వత్తాసు పలుకుతున్నారన్నారు. జనసేన - టీడీపీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పట్టాలు ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్ రెడ్డి, నాయకులు గురవయ్య, దినేష్, సురేష్, రాజేష్ , బబ్లూ, గోపి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

జిల్లాలో జగనన్న చేదోడు ద్వారా 8662 మందికి లబ్ధి :కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: జగనన్న చేదోడు నాలుగో విడత ఆర్థిక లబ్ధి విడుదల చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి గురువారం కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు నుండి కంప్యూటరు బటన్ నొక్కి లాంఛనంగా ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సచివాలయంలో నిర్వహించే జిల్లా స్థాయి కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రులు, జెడ్పి చైర్మన్, జిల్లా కలెక్టర్, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్రంలోని 21-60 సం.ల వయసు కలిగి షాపులున్న రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ వృత్తిదారులకు జగనన్న చేదోడు పథకం క్రింద ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక లబ్ధి చేకూరనుందని, జిల్లాకు సంబంధించి 8,662 మందికి రూ.8.662 కోట్లు లబ్ధి చేకూరనుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

చెరకుతోట దగ్ధం.రెండు లక్షలు నష్టం..!

- రైతును ఆదుకోవాలని టీడీపీ,జనసేన డిమాండ్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ చోటుచేసుకుని చెరకు తోటకు నిప్పంటుకుని పంట కాలిపోయిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు మండలంలోని పెరుమాళ్ళ పల్లికి చెందిన రాజా రెడ్డి కి సుమారు రెండెకరాల చెరకుతోట ఉంది.ఈ క్రమంలో పొలం పై విద్యుత్ తీగలు వెళు తున్నాయి.చెరకు తోటలో ఉన్నట్లుండి మంటలు చెలరేగాయి.స్థానికులు మంటలను అదుపు చేసేందుకు చేసిన ప్రయత్నం విఫలమైందని చెప్పారు.ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడం తో అగ్నిమాపక సిబ్బంది వచ్చారు.అప్పటికే చాలా వరకు తోట కాలిపోయిందని చెబుతున్నారు.సుమారు రెండు ఎకరాల పంట కాలడం తో రెండు లక్షల వరకు నష్టం వాటిల్లి ఉంటుందని అంచనా వేస్తున్నారు.సంఘటనా స్థలానికి మండల విద్యుత్ శాఖ అధికారి రామాంజనేయులు, వారి సిబ్బంది చేరుకుని పరిశీలించారు.సంబంధిత నివేదిక జిల్లా అధికారులకు పంపుతామని చెప్పారన్నారు.కాలిన చెరకు తోట వద్దకు చేరుకున్న జనసేన జీడి నెల్లూరు నియోజకవర్గ బాధ్యులు పొన్నా యుగుందర్ ప్రభుత్వ పరంగా రైతును ఆదుకోవాలని ఆదిశగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అనంతరం టిడిపి మండల అధ్యక్షుడు లోకనాథరెడ్డి,క్లస్టర్ ఇంచార్జి మోహన్ మురళి దగ్ధమైన చెరకుతోట ను పరిశీలించి బాధిత రైతుకుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్యవంతమైన సమాజమే జగనన్న లక్ష్యం:ఎంపిపి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి లక్ష్యమని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ జగనన్న విద్య, వైద్యానికి పెద్ద పీఠ వేశారని గుర్తు చేశారు. గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు తిరుణాళ్లను తలపిస్తోందని, రోగులు అత్యధికంగా తరలి వచ్చి చికిత్స పొందుతున్నారని అన్నారు. జగనన్న వైద్య రంగాని పెద్ద పీట వేసి గ్రామాల్లో వ్యాధులున్న వారిని జల్లెడ పడుతున్నారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం లక్షల కోట్లు వెచ్చించి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభత్వాలు అందిస్తున్న ఆయుష్మాన్ భవ కార్డును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, వాటి ద్వారా ఏ రాష్ట్రంలో నైనా రూ.5లక్షల వరకు ఉచితంగా వైద్యం చేసుకోవచ్చని తెలిపారు. అలాగే రోగులు కంటి అద్దాలు, కేస్ షీట్లను పంపిణీ చేశారు. అనంతరం శిభిరంలో అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాలు ఎంపీపీ లతబాలాజీ,నాయకులు సందర్శించారు. అదే విధంగా గర్భవతులకు శ్రీమంతం బాలింతలకు అన్నప్రాసన్న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో మోహన మురళీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్. డాక్టర్ యూసఫ్, ఐసీడీఎస్ సీడీపీవో పద్మసునంద, ఈవో పీఎస్ మణి, కార్యదర్శులు శెల్వి, విజయభారతి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, స్థానిక నాయకులు, పలువురు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డి వాక్యలు ఎంతో హాస్యాస్పదం: జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ

విశాలాంధ్ర-కార్వేటినగరం : వైసిపి పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇచ్చిన ప్రెస్ నోట్ ఎంత హాస్యాస్పదంగా ఉన్నది. వాపు చూసి బలుపును కొనే మీరు మా పార్టీ ఈ సారి ఆంధ్ర లో కాంగ్రెస్ పార్టీ చేతులో ఓడిపోవడం ఖాయం అని జిల్లా సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి అన్నారు.బుధవారం కార్వేటి నగరం ఆయన నివాసంలో పాత్రికేయులతో మాట్లాడుతూ అధికార పార్టీ పనితీరు ప్రజలంతా గమనిస్తున్నారని తెలంగాణలోనే కాదు ఇప్పుడు జరగబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి తీరుతుందన్నారు. ఆంధ్రాలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు. . ప్రజల గుండెలలో ఉండే పార్టీ కాంగ్రెస్ మీరు మీ పార్టీ కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేసినంత మాత్రాన ప్రజలు భ్రమలో ఉండి మేము మీ పార్టీ సహకరించి లెటర్ ఇవ్వలేదా అంతేకాదు విభజన జరుగుతుంది అని తెలిసి రాష్ట్రానికి ఏమి కావాలో మీరు ఎప్పుడైనా అడిగారా అని ప్రశ్నించారు. ,కరెంటు చార్జీలు పెంచమన్నారు ఎంత పెంచారు, 200 ఉన్న గ్రీన్ టాక్స్ 7000 కు పెంచారు ఇంకా ఎన్నో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ శ్రేణులు ఉన్నారు.

శ్రీ మహా లక్ష్మీ దేవి రూపంలో దర్శనమిచ్చిన చౌడేశ్వరి దేవి అమ్మవారు

విశాలాంధ్ర - పుంగనూరు : పుంగనూరు మండలం చదళ్ళ గ్రామంలో వెలిసియుండు శ్రీ శ్రీ శ్రీ సప్తమాతృక సమేత చౌడేశ్వరి దేవి దసరా ఉత్సవాలలో భాగంగా 4వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ ధరకర్త డా.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి యేడు చదళ్ల గ్రామంలో శ్రీ చౌడేశ్వరి దేవి కి ప్రతి యేడు దసరమోహెూత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, ఇక్కడ వెలిసియుండు శ్రీ సప్త మాతృక సమేత చౌడేశ్వరి దేవి చాలా మహిమాన్విత శక్తి స్వరూపిణి భక్తులు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి గా ఎంతో మంది భక్తులు తమ కోరికలు నెరవేరాయని తిరిగి అమ్మవారికి మొక్కులు చెల్లించి భక్తి శ్రద్దలతో కొలుస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రాలయిన ఆంధ్ర ,కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా అమ్మవారి దర్శనానికి వేలాది మంది భక్తులు దసరమోహెూత్సవం లో ఎక్కువ సంఖ్యలో పాల్గొంటున్నారు. అలాగే దసరా మహెూత్సవాలలో భాగంగా నేడు అమ్మవారికి వేద పండితుల చే అభిషేకాలు, హెూమాలు నిర్వహించి అమ్మవారికి శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం లో భక్తులకు దర్శనభాగ్యం కల్పించాము. దసర మహెూత్సవం లో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.అమ్మవారు శాంతి స్వరూపిణి గా నేడు దసరమోహెూత్సవం లో ముడవరోజు శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారన్నారు. భక్తాదులు అమ్మవారి తీర్థప్రసాదాలతో పాటు దసరా మహెూత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమం లో అమ్మవారి ప్రసాదాలు స్వీకరించి అమ్మవారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.దసర మహెూత్సవ పూజ కార్యక్రమంలో వీరివెంట ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి శివ కుమార్ రెడ్డి,నరేంద్ర రెడ్డి, నారాయణ రెడ్డి, జయ పాల్ రెడ్డి,శంకర్ రెడ్డి,, వెంకట రెడ్డి,వెంకట రమణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ కు సంఘీభావం:మాటూరి మురళి

విశాలాంధ్ర - సోమల : రాష్ట్రంలో ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ కు నవంబర్ రాబోవు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సి వర్గీకరణ చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ అక్టోబరు 7 వ తేదీ నుండి గద్వాల జిల్లా అల్లంపూర్ నుండి మంద కృష్ణ మాదిగ మాదిగ ల విశ్వరూప మహా పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఆయనకు మద్దతుగా, సంఘీభావం గా బుధవారం సోమల ఇరికిపెంట లో శ్రీ రాముల వారి ఆలయంలో నియోజకవర్గ ఎం.ఎస్.పి. ఇంచార్జి బి.నరసింహులు, జిల్లా మాజీ ఎం.ఆర్.పి.ఎస్.యువసేన అధ్యక్షుడు మాటూరి మురళి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం వీరు సోమల బస్ స్టాండ్ వరకు కు పాదయాత్ర ను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్. కన్వీనర్ రవి ,ఎం. రామ నాదం, సురేందర్ శుభకర్ మాతంగి నాగభూషణం, మోగిల్లీశ్వర ప్రకాష్, శివయ్య, రమేష్, బాను, లోకేష్, గ్రామస్తులు మహిళలు పెద్దఎత్తున పాల్గొని మంద కృష్ణ తలపెట్టిన సభను విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధి దిశగా పుంగనూరు నియోజకవర్గం: మంత్రి పెద్దిరెడ్డి

వంద పడకల ఏరియా వైద్యశాలను ప్రారంభించిన మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పుంగనూరు : పట్టణంలోని ఎన్ఎస్ పేట లో పుంగనూరు సిహెచ్సి వైద్యశాలను ప్రాంతీయ ఆసుపత్రిగా ఏర్పాటు చేయడం కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐదు కోట్ల యాభై లక్షలతో నిర్మాణం చేసిన 100 పడకల ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఆధ్వర్యంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ శరణ్ కుమార్ రెడ్డి ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎంపీలు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ,ఏం రెడ్డప్ప పాల్గొని వంద పడకుల వైద్యశాల భవనంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్య ఆరోగ్యంపై దృష్టి సాధించడం జరిగిందన్నారు. జాతీయస్థాయిలో పోటీపడేలా ఇంగ్లీష్ మీడియం ప్రతి పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు నాడు నేడు ద్వారా స్కూల్ అభివృద్ధి తోపాటు విద్యార్థులకు అనేక పథకాలు అందించడం జరిగిందన్నారు దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ ముఖ్యమంత్రి ఒకసారిగా 16 మెడికల్ కాలేజీలు నిర్మించిన పరిస్థితి లేదన్నారు విదేశాల్లాగా విద్యకు వైద్యానికి మన రాష్ట్రంలో కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని కరోనా సమయంలో అనేక ఇబ్బందులు మన ప్రాంతంలో ఎదుర్కోవడం జరిగిందని ఎంపీ మిథున్ రెడ్డి దాదాపు కోటి రూపాయలతో వైద్యశాల ప్రాంగణంలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటుచేసి రోగులకు అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషితో మన ప్రాంతానికి ప్రాంతీయ ఆసుపత్రి రావడం జరిగిందన్నారు 30 ఏళ్లుగా ఈ ప్రాంతంలో ఒకే కుటుంబం పాలన అందించినప్పటికీ ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. మిథున్ రెడ్డి ఎంపీ అవగానే మన ప్రాంతంలో జాతీయ ఆధారాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. చదువులో కూడా 50 పడకల వైద్యశాల నిర్మించడం జరిగిందని అది కూడా ఈరోజు ప్రారంభం కావడం జరుగుతుందన్నారు జగన్మోహన్ రెడ్డి అన్నతో మన ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు మనమంతా ముఖ్యమంత్రిగా అండగా ఉండాలని కోరారు 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చినామీలు ఏ ఆమె కూడా అమలు చేసిన పాపాన పోలేదన్నారు చంద్రబాబు ఈసారి ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇంటింటికి ఒక బంగారు ముద్ద ఇస్తానని కూడా చెప్తాడని ప్రజలు అవన్నీ నమ్మి ఓట్లేస్తే రాష్ట్రమధోగదిపాలవుతుందన్నారు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మరల 20 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కావడం జరిగిందని వీటితో వాడవాడలా అభివృద్ధి చేయాలని సూచిస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మున్సిపల్ చైర్మన్ హలీం భాషఎంపీపీ భాస్కర్ రెడ్డి జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్ జింక చలపతి పీకేయం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం వైఎస్ఆర్సిపిపట్టణ మండల పార్టీ అధ్యక్షులు జయరాం కొత్తపల్లి చెంగారెడ్డి యువ నాయకులు రాజశేఖర్ రెడ్డి కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

పులిచెర్ల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం :మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:పుంగనూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలలో భాగంగా పులిచెర్ల మండల కేంద్రంలో నూతన ఎంపిడిఓ, తహశీల్దార్ కార్యాలయాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి, రాష్ట్ర అటవీ, విద్యుత్,పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ ప్యానెల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎస్.రెడ్డప్ప, అనంతపురం ఎం పి తలారి రంగయ్య, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పులిచెర్లలో మంచి వాతావరణంలో హై స్కూల్ ను గతంలో నిర్మించడం జరిగిందని, అదే ప్రాంగణంలో మండల కార్యాలయాలను నిర్మించుకోవడం జరిగిందన్నారు. పులిచెర్ల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99శాతం పూర్తి చేసిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. మ్యానిఫెస్టోను ఖురాన్, బైబిల్, భగవద్గీతగా భావించి ప్రజలకు సేవలందించాలని శాసనసభ్యులు, మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారన్నారు. వై.యస్.ఆర్ ఆసరా ద్వారా స్వయం సంఘాల మహిళల రూ.27 వేల కోట్ల డ్వాక్రా రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తున్నామన్నారు. కరోనా సమయంలో ఆర్థిక సంక్షోభంలో ఉన్న పరిస్థితిలోనూ ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ క్యాలెండర్ ప్రకారం పథకాలను అందించారన్నారు. అవులపల్లి రిజర్వాయర్ పనులు పూర్తి అయితే సాగు,త్రాగు నీరు సమస్య తీరుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పులిచెర్ల పాత ఎంపీడీవో కార్యాలయంలోమహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలను ప్రారంభోత్సవం, రూ.5 లక్షలతో ఆర్వో ప్లాంట్ ల ప్రారంభం,లిడ్వామా శాఖ చే ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకం కింద వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు అవసరమైన పనిముట్ల పంపిణీ ని 518 మంది రైతులకు ఒక కోటి రూపాయలు విలువ చేసే పనిమిట్లు 90 శాతం సబ్సిడీతో పవర్స్ ప్రేయర్స్, టార్పాల్స్,షాఫ్ కటర్స్, ప్లాస్టిక్ పైప్స్,ఆయిల్ ఇంజన్స్ ను మంత్రులు, జెడ్ పి చైర్మన్, జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి,డ్వామా పిడి గంగాభవాని, డిపిఓ లక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ భాష, జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు,చిత్తూరు ఆర్ డి ఓ రేణుకా, కాణిపాకం ఆలయ పాలకమండలి చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, జడ్పిటిసి మురళీ ధర్,మాజీ శాసనసభ్యులు జీవి శ్రీనాథ్ రెడ్డి,తహసీల్దార్ శేషగిరిరావ్,రొంపిచెర్ల తహసీల్దార్ అమర్ నాథ్, ఎంపిడిఓ రాజశేఖర్ (ఇంచార్జి) నాయకులు పెద్దిరెడ్డి, జింకా చలపతి, పోకల అశోక్ కుమార్,విరూపాక్ష జయచంద్రా రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-గంగవరం: పలమనేరు నియోజకవర్గంలోని గంగవరం మండలం, గంద్రాజు పల్లి సమీపంలో గల ఇండస్ట్రియల్ పార్క్ (తాపసి (గ్రానైట్స్) నందు మాజీ మంత్రివర్యులు అమర్నాథ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం విజయవంతంగా జరిగింది. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి తెలుగుదేశం జనసైనికులు ఆత్మీయ సమావేశం జరగడం గమనార్హం. 2024 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని గద్దె దించడమే తమ ముందున్న లక్ష్యమని ఇరు పార్టీల నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్, జనసేన రాష్ట్ర మహిళా నాయకురాళ్లు కీర్తన,సుభాషిణి,. జిల్లా కార్యదర్శి దిలీప్ మరియు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్,కిషోర్ గౌడ్, నాగరాజు రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ఆనంద్, పట్టణ అధ్యక్షులు బలరాంశెట్టి, జనసేన నియోజకవర్గ నాయకులు ఏవి బాబు, చైతన్య, నాగరాజు, హరీష్, మంజుల చంద్ర, శివకుమార్ తదితరులున్నారు.

తెదేపా కార్యకర్త మృతి పట్ల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని మనేంద్రం గ్రామ పంచాయతీ అత్తికుప్పం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ కార్యకర్త జయరామప్ప అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి తదితరులు మరియు వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మి అలంకరణలో బోయకొండ గంగమ్మ

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ బుధవారం ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు కర్ణాటక ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో దసరా మహెూత్సవాలను తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు ఉదయం ఆరు గంటల నుండి బోయకొండ చేరుకున్నారు భక్తుల ఏ ఇబ్బంది కలగకుండా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు భక్తుల సౌకర్యార్థంగా త్రాగునీరు తీర్థ ప్రసాదాలు అందరికీ అందేలా తెలిపారు దసరా ఉత్సవాల్లో భక్తులకు ఉచిత అన్నదానాన్ని ఏర్పాటు చేసి మంచి పని చేశారని భక్తులు తెలిపారు లక్ష్మీ దేవి అలంకరణలో ఉభయ దారులు వరలక్ష్మి శ్రీనివాసులు శ్రీకృష్ణ జువెలరీస్ పుంగనూరు కాంతమ్మ గంగిరెడ్డి పుంగనూరు శ్రీ సంధ్యా రాజేంద్ర బాబు రేఖల రామ్ లాల్ పుంగనూరు ఉబయదారులుగా పూజలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చక సిబ్బంది ధర్మకర్తల మండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు: మండలం నెల్లేపల్లి గ్రామానికి చెందిన వినాయకం కుమారుడు జగన్మోహన్ సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు.. ఎస్ఆర్ పురం మండలం కొటార్లపల్లి వద్ద మంగళవారం 2 ద్విచక్ర వాహనాలను కారు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలై ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో నెల్లేపల్లికి చెందిన జగన్మోహన్ రాణిపేట సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.మరో ఇద్దరు యువకులకు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

ఆలయాల అభివృద్ధి జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యం

-రూ.4.76 కోట్లతో పురాతన ఆలయాలకు పునర్జీవం

విశాలాంధ్ర - కార్వేటినగరం: పురాతన ఆలయాల అభివృద్ధి ఒక్క జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమని ఎంపీపీ లతబాలాజీ, ఆలయ ప్రధాన కార్యదర్శి ధనంజయవర్మ అన్నారు. బుధవారం స్థానిక కాశీ విశ్వేశ్వర ఆలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఏడు సవంత్సరాలుగా నిర్మాణ దశలో ఉన్న పురాతన ఆలయానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కృషి తో ఎండోమెంట్ ద్వారా నేడు రూ.66 లక్షలు నిధులు మంజూరు అయ్యిందని,అలాగే స్కంధపుష్కరిణి లో రూ.1.20లక్షలతో నిరాళి మండపం నిర్మాణం, అదే విధంగా టీటీడీ కళ్యాణ మండపం అదనపు గదుల నిర్మాణానికి రూ. 1.20 లక్షలు. స్కంధపుష్కరిణీ సమీపంలో కుమారగిరిపై వెలసి ఉన్న శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయ అభివృద్ధికి రూ.1.10 లక్షలు, అదే విధంగా టీటీడీ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్మాణం చేపట్టిన ఆలయాలకు రూ.40లక్షలు నిధులు మంజూరు చేసిన ఘనత ఉపముఖ్యమంత్రికే దక్కిందన్నారు. మండల కేంద్రాన్ని దత్తకు తీసుకుని అభివృద్ధి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలని కోరారు. రానున్న శివరాత్రికల్లా ఆలయ నిర్మాణానికి పూర్తి చేసి మంత్రి చేతుల మీదుగా మహా కుంభాభిషేకం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ క్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉప ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో వైద్య చికిత్సలు

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు: మండలం నెల్లేపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ గంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీదేవితో కలిసి ఎంపీపీ అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంతో ప్రతిఒక్కరికీ వైద్యపరీక్షలను చేసి మందులను పంపిణీ చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో నిపుణులైన డాక్టర్లు, వైస్ సర్పంచ్ రవీంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ బేబి, జిల్లా రైతు నాయకులు వెంకట రెడ్డి, ఏపిఎం చిరంజీవి, వైసిపి నాయకులు చంద్రబాబు యాదవ్, ఐసిడిఎస్ సిబ్బంది, మహిళా పోలీసులు, గ్రామ సచివాలయ సిబ్బంది, మహిళా సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరులో మేరా మట్టి మేర దేశ్ ప్రారంభం

విశాలాంధ్ర-చిత్తూరు: మేరా మట్టి మేర దేశ్ కార్యక్రమాన్ని చిత్తూరు నగరంలో ఎమ్మెల్యే శ్రీనివాసులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధులను స్మరించుకోవాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. నేటితరం యువత స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికార అనధికార పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవీ అలంకరణలో శ్రీబంగారమ్మ

విశాలాంధ్ర - కార్వేటినగరం: శర్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు బుధవారం శ్రీబంగారమ్మ అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి పాలు, పెరుగు, తేనే, పసుపు, చందనం, నరికేళి జాలలు వంటి సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం ఉభయదారులైన దనంజయవర్మ, మునిరామరాజు కుటుంబ సభ్యులు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ నేపథ్యంలో భక్తులకు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కె.ప్రసాద్, ఉపాధ్యాక్షుడు రంగనాధమొదలియార్, కార్యదర్శి చంద్రశేఖరిశెట్టి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

మండల పరిధిలోని ఆలత్తూరు గ్రామ సమీపంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ ఆలయంలో శర్మవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదే విధంగా మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ ద్రౌపదీ ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్ర సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు.

భూ సర్వే పక్కాగా నిర్వహించాలి:తహసిల్దార్

విశాలాంధ్ర-పాకాల : మండలంలో జరుగుతున్న జగనన్న భూ సురక్ష కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని తహసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు , సర్వేయర్లతో తహసిల్దార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న భూసురక్ష కార్యక్రమం ద్వారా చేపడుతున్న భూముల రీ సర్వే లో ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పారదర్శంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. భూ సర్వే సక్రమంగా నిర్వహించేందుకై మండలంలోని ఆరు రెవిన్యూ గ్రామాలలో11 టీములను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి చిత్తశుద్ధితో తమ విధులను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పరదేశి, మండల సర్వేయర్లు గోపీనాథ్ , అమర్నాథరెడ్డి సచివాలయ సర్వేలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

వైభవముగా శరవన్న రాత్రి మహెూత్సవాలు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం కల్లూరు శ్రీ కన్యక పరమేశ్వరి ఆలయంకల్లూరు విరుపాక్షమ్మ ఆలయంలో శరవన్న రాత్రి మహెూత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మహెూత్సవ భాగంగా బుధవారం కన్యకా పరమేశ్వరి లలితా దేవి అలంకారం విరుపాక్షమ్మ ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలయంలో ఉదయం అభిషేకాలు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఆలయ అర్చకులు మంజునాథ స్వామి, మోహన్ కుమార్ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించారు.

వైద్యశాలను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర- సదుం : రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్ర రెడ్డి పుంగనూరు నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా సదుంలో గల సి.హెచ్.సి.వైద్యశాల ను 50 పడకల వైద్యశాల గా ప్రారంభించిన మంత్రి రామచంద్రారెడ్డి విజయవంతంగా ముగిసిన బహిరంగ సభ ఈ కార్యక్రమంలోఎం.పి.మిథున్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ,అనంతపురం ఎంపీ రంగయ్య, జిల్లా కలెక్టర్ శంమోహన్, జడ్పీ సి ఈ ఓప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ శ్రీనివాస గోవిందప్ప తదితరులు మంత్రి వెంట ఉన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఇసుక సిఎం వైఎస్ జగన్ తమ్ముడికి ఇస్తున్నాం అని విష ప్రచారం చేస్తున్నారు ఇప్పటికే ప్రి బిడ్ మీటింగ్ కు పిలిచాం, నాలుగు కంపెనీలు ముందుకు వచ్చాయి రామోజీరావు, ఎబిఎన్, టివి5 లాంటి వారు కూడా ఈ టెండర్ లో పాల్గొనాలని కోరుతున్నా టెండర్లకు ఇంకా సమయం ఉంది... ఇంకా ఏమి కాకముందే సిఎం గారి సోదరుడి పేరు చెప్పి విమర్శిస్తున్నారుకనీసం ఒక్కసారి కూడా సచివాలయం మొహం చూడని శ్రీ వైఎస్ జగన్ ను 16 నెలలు జైలు లో పెట్టారుఆధారాలతో దొరికిపోయిన కూడా చంద్రబాబు తప్పు ఎం చేయలేదు అంటున్నారు కొంత మంది ఏదో అన్యాయం జరిగింది అని రాద్ధాంతం చేస్తున్నారు గతంలో ఎంపి మిథున్ రెడ్డి ని అన్యాయంగా అరెస్టు చేసి జైలులో పెట్టారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

జిల్లాకు మంచి ర్యాంకులు వచ్చేలా అధికారులు కృషి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వేను అన్ని పాఠశాలలో చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే 2023 నిర్వహణపై జిల్లాస్థాయిలో బ్లాక్ లెవెల్ కోఆర్డినేటర్లకు మరియు నోడల్ ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని విద్యా శాఖ మరియు సర్వ శిక్ష అభియాన్ వారు సంయుక్తంగా నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 3, 6, 9 తరగతుల్లోని విద్యార్థులకు భాష మరియు గణితంలోని సబ్జెక్టులలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వేను నిర్వహిస్తామన్నారు. స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే మేరకు మెయిన్ పరీక్షలకు ముందుగానే విద్యార్థులకు సులభంగా పాస్ అవడం కోసం మరియు అవగాహన నిమిత్తం ముందుగా మోడల్ పరీక్షను నిర్వహించాలని తెలిపారు. విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకొని వారికి అర్థమయ్యేలా మరియు పరీక్షలను బాగా రాసేలా సంసిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో 1317 పాఠశాలల్లో నిర్వహించే పరీక్ష లో విద్యార్థులందరూ పాస్ అయి జిల్లాకు మంచి ర్యాంకులు వచ్చేలా మండలాల్లోని మండల విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ పిల్లలలో విద్యా అభ్యసన సామర్థ్యం మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ సర్వేను నిర్వహించడం జరుగుతుందన్నారు. నవంబర్ 3న జరిగే స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ పరీక్షలో విద్యార్థులు మంచి ర్యాంకులు తెచ్చుకోవడానికి మోడల్ ప్రశ్నా పత్రాలను ఉపయోగించి ప్రతి రోజు ప్రాక్టీస్ చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రసాద్ , డైట్ కార్వేటి నగరం వైస్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం రాజు, జిల్లా డిసీఈబీ సెక్రెటరీ వంశీ రాజు, సర్వ శిక్ష అభియాన్, సి ఎం ఓ, ఎ ఎం ఓ సురేష్, శివ శంకరయ్య, మండల విద్యాశాఖ అధికారులు మరియు నోడల్ ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి:ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట రాష్ట్ర పిలుపులో భాగంగా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. శివ ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి ఏలూరు బహిరంగ సభలో ఆటో కార్మికులకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అదేవిధంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తుందని కొత్త ఆటోలు కొనుగోలుకు ప్రైవేట్ ఫైనాన్స్ దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరయ్యేలాగా చర్యలు తీసుకుంటామని అలాగే ఏ రాష్ట్రంలో లేని విధంగా పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి సామాన్య మధ్యతరగతి ప్రజలకు అండగా ప్రభుత్వం ఉంటుందని సాధ్యం కానీ అబద్ధపు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీస్ ఆర్టీవో యంత్రాంగాన్ని తమకు అనుకూలంగా మనసుకు ఈ చలానా పేరుతో వేరే వేరే పేర్లతో రాష్ట్రవ్యాప్తంగా వందల కోట్ల రూపాయలు డ్రైవర్ కార్మికుల నుండి ముక్కుపిండి వసూలు చేసింది ఇప్పటికైనా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పెట్రోల్ డీజిల్ పై అధికంగా ఉన్న చార్జీలను రద్దుచేసి లైసెన్స్ కలిగిన ప్రతి డ్రైవర్ కు తాత్కాలిక ప్రయోజనం కాకుండా శాశ్వత ప్రయోజనం బ్యాంకులో వడ్డీ లేని రుణాన్ని ప్రభుత్వం మంజూరు చేయించాలని సంక్షేమ బోర్డు నుండి 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఆటో కార్మికులకు నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఆటో రంగాన్ని పారిశ్రామిక నిరుద్యోగ రంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు అనంతరము వినతి పత్రాన్ని కలెక్టర్ గారికి ఇవ్వడం జరిగినదిఈ కార్యక్రమంలో నాయకులు .ఏఐటియుసి. నగర అధ్యక్షులు కే.వై. రాజా ఆటో యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు ఎస్. సురేష్ ఎం. వెంకటేష్ ఉప కార్యదర్శికృష్ణ మహిళా ఆటో యూనియన్ నాయకురాలు బి.ప్రమీల పాల్గొన్నారు.

ఇవిఎంల ఎఫ్ఎల్సి ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : ఎన్నికల కమిషన్ సూచించిన నియమ నిబంధనలు మేరకు బి యు, సియులు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ జరుగుతున్న కార్యక్రమం బెల్ ఇంజనీర్లు అప్రమత్తతో పూర్తి చేయాలని కలెక్టర్ కె వెంకటరమణా రెడ్డి ఆదేశించారు. బుధవారం ఉదయం రేణిగుంట వద్ద వేర్ హౌసింగ్ కార్పోరేషన్‌లో వున్న ఇవిఎంల గోడౌన్‌లో ఎఫ్.ఎల్.సి. ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ఎల్సి ద్వారా ఇవిఎంల అనుసంధానం కార్యక్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరవుతున్నారని వారి సందేహాలు నివృత్తి చేయాలని సూచించారు. ఎఫ్.ఎల్.సి. ప్రక్రియకు బెల్ ఇంజనీర్లును కేటాయించిన మేరకు ఓటింగ్ యంత్రాల అనుసంధానం జరగాలని అన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది, అధికారులు తప్పక హాజరు కావాలని ఎఫ్ఎల్సి ప్రక్రియ జరిగే హాల్ నందు ఎవరికి మొబైల్ ఫోన్స్ అనుమతి లేదని జాగ్రత్తగా ప్రక్రియ పూరిచేయాల్సి ఉంటుందని ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో ఇఎంల నోడల్ అధికారి కోదండరామి రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐ.ఎన్.సి. చిరంజీవి, తెలుగుదేశం మనోహరాచారి జిల్లాలోని ఇడిటిలు , విధులు కేటాయించిన సిబ్బంది పాల్గొన్నారు.

మిలిటరీ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు 25 వరకు పొడిగింపు

విశాలాంధ్ర- తిరుపతి : 2024-2025 విద్యా సంవత్సరానికి ఎంపిక పరీక్ష ద్వారా 6వ తరగతి(బాల బాలికలకు) మరియు 9వ తరగతులకు(బాలురు మాత్రమే) అడ్మిషన్ల కొరకు జాతీయ స్థాయిలో జరగనున్న రాష్ట్రీయ మిలటరీ స్కూల్స్ ప్రవేశానికి దరఖాస్తులు సమర్పించుటకు 25 అక్టోబర్ 2023 వరకు పొడిగించారు అని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం ఉచిత పోటీ పరీక్షల సమాచార కేంద్రం అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు వయసును బట్టి 4వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు చక్కటి అవకాశం కలదు. మరిన్ని వివరాలకు 86888 88802 / 93999 76999 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

ముక్కంటి సేవలో కేంద్ర సమాచార శాఖ కమిషనరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం కేంద్ర సమాచారశాఖ కమిషనరు సురేష్ చంద్ర దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

జగనన్న భూసురక్షలో భూ రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం తహశీల్దార్ గౌరీశంకర్ స్పష్టీకరణ భూవివాదాలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న భూ సురక్ష ద్వారా జరిగే రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వరదయ్యపాలెం తహశీల్దార్ గౌరీశంకర్ పిలుపునిచ్చారుఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూసర్వేలో సర్వేయర్లు ఆయా రెవెన్యూగ్రామాల్లోని ప్రతి సర్వే నంబర్ లో గల భూమిపై సర్వే చేస్తారని.. అయితే రైతులు సదరు భూమి తమదని నిర్ధారణ చేస్తూ ఏ విధంగా సంక్రమించిందో తెలిపేలా భూమికి సంబంధించిన పత్రాలు/ రికార్డులు/ పట్టాదారు పాసు పుస్తకాలు వంటివి చూపాలని కోరారు.పట్టాదారుడు ఒకవేల మరణించి ఉంటే అతని వారసులు అయిన భార్య లేదా కొడుకుల పేరు మీద ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా భూమిని భూరికార్డుల్లో ఆన్లైన్ లో మార్పు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తామని అన్నారు.భూమిని రిజిస్టర్ ద్వారా క్రయ విక్రయాలుపై కొనుగోలు చేసి ఇంకా భూ రికార్డులో ఆన్లైన్ లో నమోదు కాకపోతే.. వాటిని కూడా హక్కుదారుల పేరుపైమార్పు చేస్తామన్నారు.అంతేకాకుండా సాదా బైనమా భూములు రిజిస్టరు చేయకుండా తెల్ల కాగితాలుపై క్రయ విక్రయాలు జరిగిన వాటిని కూడా ఈ పథకం ద్వారా నమోదు చేసే అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర ప్రజలకు రక్ష :సర్పంచ్

విశాలాంధ్ర - రామచంద్రాపురం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు సురక్షని సర్పంచ్ శాంభయ్య యాదవ్ అన్నారు బుధవారం మండలంలోని అనుప్పల్లి పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ పాల్గొన్నారుముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించారు . ఈ జగన్ ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం ద్వారా వివిధ వైద్య సేవలు ఉచితంగా చేయడం జరుగుతుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేవతి సెక్రటరీ సురేష్, వైద్య సిబ్బంది సచివాలయం,గ్రామ వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చేయి చేయి కలుపుదాం చంద్రన్నకు మద్దతు పలుకుదాం

విశాలాంధ్ర - వెంకటగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ చేయి చేయి కలుపుదాం - చంద్రన్నకు మద్దతు పలుకుదాం అనే కార్యక్రమం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.అందులో భాగంగా ఈ రోజు ఉదయం 10:00 గంటల నుండి చెలికంపాడు గ్రామం హరిజనవాడ అరుంధతి వాడ లో చేయి చేయి కలుపుదాం - చంద్రన్నకు మద్దతు పలుకుదాం ...! కార్యక్రమం నిర్వహించారు.ముందుగా శ్రీ వీరభద్రయ్య స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆయురారోగ్యాలతో ఉండాలని, బాబు ఆరోగ్యం మెరుగుపడాలని,కడిగిన ముత్యంలా త్వరగా విడుదల కావాలని స్వామివారిని కోరుకొని స్థానిక టీడీపీ నాయకులతో, ప్రజలతో,కార్యకర్తలతో,కలిసి గ్రామం అంతా తిరిగి ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించి,బాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు.అలాగే చంద్రబాబు విడుదల చేసిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో గురించి తెలియజేస్తూ రానున్న 2024 వ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేసి నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రి చేసే ధ్యేయంగా పనిచేయాలని డాక్టర్ మస్తాన్ యాదవ్ సూచించారు.లిడాక్టర్ మస్తాన్ యాదవ్ తెలియజేస్తూ ఈ కార్యక్రమం వెంకటగిరి నియోజకవర్గంలో ఆరు మండలాలు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసి బాబు అక్రమ అరెస్టును ప్రజలందరికీ వివరించుననన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.

సచివాలయన్ని సందర్శించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర - బాలాయపల్లి : మండలం లోని ఉట్లపల్లి సచివాలయాన్ని బాలాయపల్లి ఎంపీడీఓ రవీంద్ర బాబు ఆకస్మికంగా సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన సచివాలయం సిబ్బంది తో వైస్సార్ ఆరోగ్య శ్రీ యాప్ పై సమీక్ష నిర్వహించి, సిబ్బంది కి సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అన్నపూర్ణ అలంకరణలో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి గ్రామ దేవత సత్య ప్రమాణాలకు నెలవై కొలువుతీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వార్షిక దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఆలయ చైర్మన్ యారాసి చంద్రశేఖర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సి. ఆర్.తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను అత్తహాసంగా నిర్వహిస్తున్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన బుధవారం అన్నపూర్ణ అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం నేపథ్యంలో ఉత్సవాలలో అమ్మవారి వాహన సేవలను రద్దుచేసి ఆలయంలో ఊంజల్ సేవ నిర్వహిస్తున్నారు. అర్చకులు సూరి స్వామి అమ్మవారిని విశేష అలంకరణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఏడు గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తిని వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలు బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి ఊంజల్ పై అదిష్టింప చేశారు. అమ్మవారి సేవలో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఉభయ దాతలకు ఆలయ కమిటీ ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేయించి తీర్థప్రసాదాలు అందించారు.

ఉపాధి వేతన కూలీలకు స్పెషల్ క్యాంప్

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలం లోని స్థానిక స్త్రీశక్తి భవనం నందు ఉపాధి వేతన దారులకు ఏపీవో మృత్యుంజయ ఆధ్వర్యంలో బ్యాంకు ఖాతాకు లింకు లేని వాళ్లకు ప్రత్యేకంగా పోస్టల్ టీం ద్వారా ప్రత్యేకమైన క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు బ్యాంకు అకౌంట్ కు ఎన్పిసిఐ లింక్ లేనందువలన మండలం లో 673మంది కి డబ్బులు అకౌంట్ లో రాకుండా పెండింగ్ లో ఉన్నాయన్నారు. వారిని గుర్తించి పోస్టల్ డిపార్ట్మెంట్ వారి సహకారం తో అకౌంట్ లు ఓపెన్ చేయించి ఎన్పిసిఐ లింక్ చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, గూడూరు పోస్టల్ ఆఫీస్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు

నారా భువనేశ్వరి సంఘీభావం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశానుసారంగా గాండ్ల-తెలికుల బీసీ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ గాండ్ల విశాలాక్షి పిలుపు మేరకు బుధవారం నాడు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి పట్టణం లోని నారా లోకేష్ క్యాంపు ఆఫీస్ దగ్గర జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా గాండ్ల తెలికుల సాధికారిక సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి కి సంఘీభావం తెలిపారు. గాండ్ల-తెలికుల బీసీ సాధికారిక సమితి రాష్ట్ర సభ్యులు, పార్లమెంట్ మెంబర్లు చంద్రబాబు నాయుడుకి మద్దతుగా మేము సైతం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ మీ కులస్తులందరూ మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి మద్దతుగా వున్నారని, ఆదేతరహాలో రాబోయే ఎన్నికల్లో ఐకమత్యంగా చంద్రబాబు గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర, పార్లమెంట్ సభ్యులు సింగవరపు సత్యనారాయణ, కొమనాపల్లి వెంకట రామ రాజు, పేరూరి బాబూ రావు, గండేపల్లి రాము, మురపాక వీరభద్రరావు, వసాది సత్యనారాయణ, అంబటి అప్పలరాజు తదితరులు పాల్గొని కులస్తులు అందరి తరపున సంఘీభావం తెలిపారు.

హస్త కళాకారులకు వ్యాపార శిక్షణ

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో గల వివిధ హస్త కళాకారులకు తమతమ రంగాలలో వివిధ నైపుణ్యాలను అభివృద్ధి పరచాలన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచనల మేరకు బుధవారం అపిట్కో సౌజన్యంతో కళాసృష్టి కార్యాలయంలో శిక్షణా తరగతులు నిర్వహించినట్లు కళాసృష్టి అధ్యక్షురాలు జి.మునిలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్, టెక్నికల్ కన్సల్టెన్సీ ఆర్గనైజేషన్ వారి సహకారంతో ఈ నెల 12 నుంచి 18వ తేదీ వరకు కళాసృష్టి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా తరగతులకు హాజరైన శ్రీకాళహస్తి ప్రాంతంలోని హస్త కళాకారులు తమ కళా నైపుణ్యాన్ని మెరుగు పంచుకోవడం, బ్యాంకింగ్, ముడిసరుకు సేకరణ, డిజైనింగ్ తదితర అంశాలలో అవసరమైన మెళకువలు నేర్చుకోవడం ప్రతీ కళాకారునికి ఎంతో ఉపయుక్తం అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.జి.దశరథాచారి మాట్లాడుతూ హస్త కళాకారులు తమతమ కళా ఉత్పత్తులకు అవసరమైన ముడిసరుకు సేకరణను ఎలా చేయాలి పెట్టుబడి కొరకు బ్యాంకుల నుండి ఋణాలను ఎలా పొందాలో ఉత్పత్తులకు సరైన ధర పొందడం కోసం అవసరమైన మార్కెటింగ్ మెళకువలు తెలుసుకోవడం వంటి విషయాలలో అపిట్కో తదితర సంస్థలు అందించే సూచనలు సలహాలు ప్రతీ హస్త కళాకారుడికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కాగా శిక్షణా తరగతులకు హాజరైన హస్త కళాకారులకు సర్టిఫికెట్లను అందజేసినారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇన్స్పెక్టర్ కె.పిచ్చయ్య, రీచ్ కార్యదర్శి యం.కృష్ణమూర్తి, అపిట్కో సంస్థ ప్రతినిధి వై.యస్.ఫిలిప్ పాల్గొన్నారు.

అబద్ధాలను ప్రచారం చేసి నమ్మించాలని చూస్తున్నారు
- నరసింహ యాదవ్

విశాలాంధ్ర- సత్యవేడు:స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి జరిగిందని పదేపదే అబద్ధాన్ని ప్రచారం చేసి రాష్ట్ర ప్రజలను నమ్మించేందుకు సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారని తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు నరసింహ యాదవ్ పేర్కొన్నారు.బుధవారం సత్యవేడు మండలం రంగనాథపురం గ్రామంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తు టీడీపీ ఇంచార్జి డాక్టర్ హెలెన్ ఆధ్వర్యంలో "బాబుతో నేను - ప్రజావేదిక" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసింహ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఎలాంటి అవినీతి ఆధారాలు లేకపోయినా జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి 40 రోజులు అవుతున్న ఇంతవరకు ఒక ఆధారం కూడా చూపించలేకపోయారని విమర్శించారు.రాష్ట్రంలో రెండు లక్షల మందికి పైగా నిరుద్యోగ యువత స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలలో నైపుణ్య శిక్షణ తీసుకుని వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని ఆయన గుర్తు చేశారు.కళ్ళ ముందు ఈ వాస్తవాలు కనబడుతున్న జగన్ తనపై ఉన్న అవినీతి మరకలను చంద్రబాబుకు అంటించడానికే ఈ అక్రమ కేసులో ఇరికించారని విమర్శించారు.చంద్రబాబు అరెస్టును దేశ విదేశాల్లోని తెలుగు వారంతా చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తున్నారంటే అది ఆయన పరిపాలన దక్షతకు నిదర్శనమన్నారు వైసిపి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు బనాయించిన ప్రజా తీర్పు చంద్రబాబుకే అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హేమలత,మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి,భాస్కరన్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సుందర రామిరెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్‌లు పరమశివన్,శివకుమార్,శశి మోహన్, టీఎస్టీయూసీ అధ్యక్షుడు గుర్రప్ప సెక్రెటరీ చెంగయ్య,ముని శేఖర్,కరుణ ఇమాన్ రాజేష్, కిరణ్ యాదవ్,ఆనందయ్య,ప్రభాకర్ రెడ్డి, ఈశ్వర్, గజేంద్ర,బాలాజీ,షణ్ముగం,మోహన్,చంద్రమోహన్,మధు యాదవ్, పాల్గొన్నారు.

లలితా త్రిపురసుందరిగా శ్రీమహాలక్ష్మి అమ్మవారు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గం,నింద్ర మండలం,కూనమరాజు పాళెం గ్రామంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాల్గవరోజు అమ్మవారు లలితా త్రిపురసుందరిదేవిగా భక్తులను కటాక్షించింది. ఉదయం ప్రభాత సేవ నిర్వహించి, అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించి,వివిధ రకాల పుష్పాలతో అలంకరిం చారు.నవరాత్రులలో నాలుగో రోజున లలితాదేవి అలంకారంలో లక్ష్మీ సరస్వతులు ఇరువైపులా నిలబడి వింజామరలు వీస్తుండగా శ్రీచక్ర అధిష్ఠానశక్తిగాకొలువుదీ రుతుంది.చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించి భక్తులకు వరాలిస్తుంది.లలితాదేవి విద్యా స్వరూపిణి.మాంగళ్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.సమస్త సుఖాలు ప్రసాదించే శక్తి స్వరూపిణి లలితాదేవి జ్యోతిషశాస్త్ర రీత్యా చంద్రుడంటే తల్లి.తల్లి అంటే జగన్మాత.కాబట్టి జగన్మాత ఆరాధన ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. జగన్మాతనే లలితా దేవిగా ఆశ్వయుజ మాసంలో పూజలందుకుంటోంది.ప్రతిప్రాణిలో ఉండే శక్తి చైతన్య స్వరూపిణి ఆదిపరాశక్తి.వేయిసార్లు జపించే శివవిష్ణు నామాలకంటే ఒక్కసారి అమ్మను మనసార ధ్యానిస్తే చాలు ఆ తల్లి కరుణ అపారంగా లభిస్తుంది.అమ్మను పూజించినవారికి పునర్జన్మ ఉండదు. లలితా సహస్రనామాలలోని ఒక్క నామాన్ని స్మరించినా తల్లి దయను పొందే అవకాశం ఉందని ఆలయ ప్రధాన అర్చకులు రూపేష్ క్రిష్ణ ఆచార్యులు తెలిపారు.అనంతరం అమ్మవారి మూలమంత్రహోమం నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు.వచ్చిన భక్తులకు శ్రీ గీతామందిర ఆశ్రమాధిపతి పుండరీక వరదానందస్వామి ఆశీస్సులు అందించారు. తదుపరి సామూహిక కుంకుమార్చన,సాయంత్రం అమ్మవారి స్తోత్ర పారాయణ, భజనలు,పంచహారతులు,తీర్థ ప్రసాద వితరణ చేశారు.అధిక సంఖ్యలో పరిసర ప్రాంతాల భక్తులు,గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించి అమ్మ అనుగ్రహం పొందారు.

బొజ్జల హయాంలోనే శ్రీకాళహస్తి అభివృద్ధి

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో మాత్రమే శ్రీకాళహస్తి అభివృద్ధి జరిగిందని టీడీపీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి చెప్పారు. 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులో పర్యటించారు. రిషితారెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ... శ్రీకాళహస్తి అభివృద్ధికి తన మామ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన మనకు భౌతికంగా దూరమైనా అభివృద్ధిలో మాత్రం బతికే ఉన్నారన్నారు. అలాంటి అభివృద్ధి కావాలంటే వచ్చే ఎన్నికల్లో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మిన్నల్ రవి, పట్టణ అధ్యక్షులు విజయకుమార్, యూనిట్ ఇంచార్జి సుబ్బయ్య, మణి, సుబ్రహ్మణ్యం, బాబు, సుజిత్, రామూర్తి, శివారెడ్డి, కొలంగుంట మణి, చెంగయ్య, రాష్ట్ర కార్యదర్శి దశరథాచారి, పార్లమెంటు నాయకులు కంఠా రమేష్, ప్రకాష్ నాయుడు, చక్రాల ఉష, బుజ్జి, రేణుకమ్మ, జిలానీ, యంయస్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, గోపినాథ్, ఖాదర్ బాషా, వజ్రం కిషోర్, ఉమేష్ రావు, డిల్లీబాబు, సుజిత్ రెడ్డి, కిట్టు, గుర్రప్ప శెట్టి, మునిరాజా యాదవ్, దుర్గాప్రసాద్, రామచంద్రయ్య, పోలూరి శ్రీనివాసులు రెడ్డి, ప్రసాద్ నాయుడు, అనూష, లక్ష్మణ్, రామకృష్ణ, వెంకయ్య, యాదగిరి, సుమతి, కృష్ణవేణి, సంధ్య, అనిత, సుప్రజ, మల్లీశ్వరి, సుభాషిణి, సునీమా, దుర్గ, ఊహ, కుమారి, జయశ్రీ, సుజాత, అమరావతి, చంద్రకళ, తులసి, లోకేష్, మురళి, ప్రతాప్, సాయి నాయుడు, సుధాకర్ రెడ్డి, అస్మత్, రామచంద్రయ్య, జగదీశ్ రెడ్డి, కృష్ణమనాయుడు, చంద్రకళ, తిరుపాల్, ద్రాక్షాయణి, మీర్జా, సురేష్, శ్రీను,అశ్వర్థామ, గోపాల్, సుబ్రహ్మణ్యం, మణి, భాస్కరయ్య, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీదేవి అలంకారంలో బంగారమ్మ

విశాలాంధ్ర-తొట్టంబేడు : శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా తొట్టంబేడు మండల పరిధిలోని బంగారమ్మకాలనీలో వెలసిన బంగారమ్మ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన బుధవారం మహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహాలక్ష్మీదేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేయడంతో పాటు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

లోకోస్ అప్ పై శిక్షణ

విశాలాంధ్ర- నారాయణవనం :మండల కేంద్రంలోని నారాయణ వనం మరియు వడమాలపేట మండల సంఘ మిత్రాలకు లోకోస్ అప్ పై శిక్షణ కార్యక్రమము.ఏపిఎమ్ మమత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి రిసోర్స్ పర్సన్స్ గెరిటా రెడ్డి,రజిని కాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ శిక్షణకు మండలసమాఖ్య సిబ్బందులు ఏపీఎం, సీసీల ఆధ్వర్యంలో వివోలకు శిక్షణ ఇవ్వడంతో పాటు పాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎమ్ మమతా. సిసి నాగేంద్రరావు. సంఘమిత్ర వారు పాల్గొన్నారు.

జ్యుడిషియల్ ప్రివ్యూకు టీటీడీ టెండరు డాక్యుమెంట్లు
- ఈనెల 27 వరకు అభ్యంతరాల స్వీకరణ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం టీటీడీ తిరుపతిలో నిర్మించతలపెట్టిన అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాల టెండరు డాక్యుమెంట్లను జ్యుడిషియల్ ప్రివ్యూకు సమర్పించడం జరిగింది. ఈ వసతి సముదాయాల నిర్మాణానికి సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటే ఈనెల 27వ తేదీలోపు తెలియజేయాలని టీటీడీ వర్గాలు తెలిపాయి. తిరుపతిలో రెండో సత్రం స్థానంలో రూ.300 కోట్లతో అచ్యుతం, మూడో సత్రం స్థానంలో రూ.300 కోట్లతో శ్రీపథం వసతి గృహాలను నిర్మించాలని టీటీడీ నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు పనులకు సంబంధించి ఏవైనా సలహాలు, అభ్యంతరాలను మెయిల్ ద్వారా తెలియజేయాలని కోరారు.

శ్రీ అన్నపూర్ణ మాత అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర - రామచంద్రపురం: మండలంలోని తిమ్మరాజు పల్లి, నిలువురాళ్ల కమ్మపల్లి గ్రామాల్లోని వీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేసారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని కర్పూర హారతులు పట్టి ప్రత్యేక పూజలు చేశారు ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో మూడవ రోజు బుధవారం అన్నపూర్ణ మాత అలంకరణలో భక్తులనదుమ కనువిందు చేశారు.అన్నపూర్ణే సదా పూర్ణే శంకరః ప్రాణ వల్లభే..! జ్ఞాన వైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాం దేహిచ పార్వతి..!!అన్నము నుండే సమస్త జీవులు సృష్టింపబడుతున్నవి. సమస్త జీవులకు ప్రాణ శక్తి అన్నము నుండే ఉద్భవిస్తుంది. ఆకలి ప్రాణ శక్తిని క్షీణింపజేస్తున్నది.కనుక అన్నము - ప్రాణ శక్తి - ఆకలి మూడును ఒకదానికొకటి అనుసంధానము కలిగి ఉన్నవి. సమయానికి అన్నము లభింపకున్న ప్రతి జీవి అలమటించును. కనుకే అన్నము పర బ్రహ్మ స్వరూపమై ఉన్నది. ఆకలి రెండు రకములు మొదటిది శరీర పోషణకు సంబంధించినది రెండవి పారమార్థికమునకు సంబదించినది.ఈ రెండు ఆకళ్ళను తీర్చే తల్లి శ్రీ అన్నపూర్ణా దేవి. అందుకే అమ్మను ప్రాణ శక్తిని , జ్ఞానాని ప్రసాదించమని వేడుకుంటాము అని ప్రతాప్ స్వామీజీ తెలిపారు.

మాజీ మంత్రిని కలిసిన ఆర్డీఓ

విశాలాంధ్ర - గూడూరు : మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ను గూడూరు ఆర్డిఓ ఎం. కిరణ్ కుమార్ బుధవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రికి శాలువా కప్పి సత్కరించారు. మొక్కను అందించారు. ఈ సందర్భంగా గూడూరు డివిజన్ లో ప్రభుత్వ చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ ఆర్డిఓమంచి పనులు చేస్తు ప్రజల్లో చక్కటిపేరు సంపాదించు కున్నారని ఆర్డీఓ సేవలను కొనియాడారు.

స్త్రీనిధి ఎన్‌పిఏ తగ్గించాలి:ఏజియం

విశాలాంధ్ర - బాలాయపల్లి : మండలకేంద్రంలోని స్థానిక వైస్సార్సీపీ కార్యాలయం లో స్త్రీనిధి పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన ఏజి యం హేమంత్ కుమార్ మాట్లాడుతూ సిబ్బంది బాధ్యతాయుగంగా ఉండాలన్నారు. స్త్రీనిధి చెల్లింపులు సక్రమంగా జరిపించి, ఎన్‌పిఏ కాకుండా చేయాల్సిన బాధ్యత సిబ్బంది పై ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీఎం శ్రీనివాసులు,స్త్రీనిధి మేనేజర్ మురళి,సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ రెడ్డికి నివాళులు అర్పించిన పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: టిఎన్ఎస్ఎఫ్ మండల మాజీ అధ్యక్షులు ఆవులపల్లి ప్రవీణ్ రెడ్డికి పులివర్తి నాని, పులివర్తి వినీల్ నివాళులు అర్పించారు. ప్రవీణ్ రెడ్డి పార్థివదేహం పై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి వారు నివాళులర్పించారు. చంద్రగిరి మండలం చంద్రగిరి పట్టణానికి చెందిన టిఎన్ఎస్ఎఫ్ మండల మాజీ అధ్యక్షులు,టిడిపి కార్యకర్త ఏ. ప్రవీణ్ రెడ్డి గుండె పోటుతో మృతి చెందిన విషయాన్ని నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆయన తనయుడు పులివర్తి వినీల్ నాయకులు, కార్యకర్తల తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తండ్రీ కుమారులు నాని,వినీల్, ప్రవీణ్ రెడ్డి పాడిమోసారు. చంద్రగిరి మండల టిడిపి అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా, ధనంజయ రెడ్డి, కాపు వీధి సునీల్, తులసీశ్వర్ రెడ్డి, ఎల్లప్ప రెడ్డి, హర్షరాయల్ పాల్గొన్నారు. అనంతరం జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి తల్లి రాజమ్మ కర్మ క్రియలకు హాజరై రాజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి వారు నివాళులు అర్పించారు.